రామాయణం

# రామాయణమంటే



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# రామాయణమంటే

★

కవికేసరి, అద్దేపల్లి సత్యనారాయణ

# ఎందుకిది వ్రాసితిని?

భారత రామాయణాది గ్రంథముల సాధారణార్థములను వినుటకు మా నాయనగారికేలనో ఏవగింపుగ నుండెడిది. కారణము నూహింపజాలని చిన్నతనము నాకప్పుడు. భాషాపరిజ్ఞానము కలవడిన వెంటనే నేను భారత రామాయణాదులను చదివితిని. సామాన్యార్థములను బట్టి యివి వ్యర్థములని యెంచితిని. పంచమ వేదమను ఖ్యాతి భారతమునకేల కలిగెనని ఆలోచించి వేద సార రూపములగు ఉపనిషత్తులను జదివితిని. పిమ్మట నాకు కలిగిన ఆలోచనాచరణానుభవములు గీతపై మరల్చితిని. గీతకు గాంధీమహాత్ముని వ్యాఖ్యలోనుండిన అనాసక్తి యోగము లేక నిష్కామయోగమును గూడ గాంచి పురాణేతిహాసముల పట్టును గ్రహించగలిగితిని. వ్యాస వాల్మీకాదులు నిరర్థకపు వ్రాతలకు చేష్టలకు కాలమును వ్యర్థపుచ్చరనుకొంటిని. ఉద్గ్రంథమేదైనను మానవుని ఉత్తమునిగ నొనర్చలేదుగాని యధమునొనర్ప రచింపబడదని నా నమ్మిక. రామాయణ సాధారణార్థమటులొప్పుటలేను గనుక అంతరార్థమున కాలోచించితిని. ఈ నా యల్పజ్ఞానమే - రామాయణమంటే - యను ఈ నా రచనకు నాంది.

గీత చివర దనగా 18 వ అధ్యాయమున,

"యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీ ర్విజయో భూతిర్ధ్రువానీతిర్మతిర్మమ." అను శ్లోకమునకు

"ఎచట యోగేశ్వరుడగు కృష్ణుడు కలడో అనగా ననుభవసిద్ధమగు శుద్ధ జ్ఞానము కలదో - ఎచట ధనుర్ధారియగు పార్థుడు కలడో యనగా దానిననుసరించు క్రియ కలదో - ఈ రెంటి సంగమమెచట నుండునో యచట శ్రీ యున్నది, విజయమున్నది, వైభవమున్నది. అచంచలమగు నీతి యున్నది యని నా యభిప్రాయము." అని గాంధీమహాత్ముడు వచించెను. ఇట్లే గీత యంతకు వ్యాఖ్యానమును పూరించెను. ఇది మహాత్ముని 57 సంవత్సరముల ఆచరణానుభవము. వారి వ్యాఖ్యను కాదనగల జ్ఞానిలేడు.

మనము వినునది కనునది ఆచరణకో అనుసరణకో అనుకూలముగ నుండవలెను. దాని మూలమున అభ్యుదయము కలుగవలెను. ప్రకృతిని

చూచి మనమెన్నియో నేర్చుకొంటిమి. నేర్చుకొనుచుంటిమి. ప్రకృతి సంపదవల్ల మనమెన్ని యుపయోగములనో పొందుచుంటిమి. అట్లే మన ఆత్మశక్తిని పరిశీలించుట, అభివృద్ధి చెందించుట యవసరము. జీవికి ఆత్మశక్తి నభివృద్ధిపరచుకొనుటకంటె కావలసినదేమున్నది? ఆ యాత్మశక్తి సద్వినియోగ మొనర్చుట పరమోత్తమము. ఈ వినియోగ సాధనకే నేనీ 'రామాయణమంటే' వ్రాసితిని.

నాకిప్పటికేబదెనిమిది వర్షములుగడచినను అధ్యాపకుడుగ నుండుటకంటె నధ్యయనపరుడుగ నుండుట సంతోషము. అట్లే గడపుచుంటిని. నాకు తెలిసిన వానికంటె తెలుసుకోవలసిన వనేకమున్నవి. స్పుత్నిక్ నిర్మాణమెందరకు తెలియును? స్పుత్నిక్‌ను మించినవి సృష్టించలేరని ఎవరనగలరు? ఇట్లే అందరు తెలిసికొనవలసిన వెన్నెని గలవు. అన్నియు తెలిసిన సర్వజ్ఞుడెవరు? కనుక నాకు తోచిన దీవిధముగ దెలుపుట నా విధ్యుక్త ధర్మము. రామాయణమునకు స్థూలముగజెప్పు అర్థము ప్రజలను మూఢులనొనర్చు చున్నదేగాని జ్ఞానులనొనర్చుటలేదని నా తలంపు.

"కవియొక్క అర్థమునకంతములేదు. మనుష్యులవలెనే మహావాక్యముల యర్థము సయితము వికాసమును చెందుచునే యుండును. భాషా చారిత్రముల బరిశీలించినచో ననేక మహాశబ్దముల యర్థములు నిత్యము నవీనములగుచునే యుండుట తెలియగలదు" అని గాంధీమహాత్ముడు గీత పీఠికలో నుడివెను. గ్రంథ పఠనమున మానవుడుత్తమ మార్గగామిగావలయు నను తలంపుననే రామాయణాంతరార్థమిటుల దెలిపితిని. రామాయణమందలి మూల శ్లోకములను మార్చు నవసరము లేకనే జిజ్ఞాసువులు ఆత్మప్రబోధము నొనర్చుకొనగలరు. అటులనే ఆత్మశక్తి నభివృద్ధి పరచుకొననగును.

"అవతారమనగా శరీరధారియగు పురుష విశేషము. ప్రతిజీవుడీశ్వరుని యవతారమే. కాని లౌకిక భాషయందు మనమందరిని యవతారమని చెప్పము. ఏ పురుషుడు తనయుగమందెల్లరకంటె శ్రేష్ఠధార్మికుడో వానినే భవిష్యత్ప్రజలు అవతారముగ బూజింతురు." అని గీత పీఠికలో గాంధీ మహాత్ముడు నుడివెను. కనుక ఆ భావనాశక్తితో ద్వంద్వార్థముగ రామకథ రచింపబడెను. ఇట్టిస్థితిలో అంతరార్థమునకే ఆధిక్యత నీయవలెను.

మహర్షి దయానంద సరస్వతి 'సత్యార్థ ప్రకాశము - స్వమంతవ్యామంతవ్యప్రకాశమున 21 వ వ్యాఖ్యయందు "విద్వాంసులు, మాత, పిత, ఆచార్యుడు, అతిథి, న్యాయాధికారియగు రాజు, ధర్మాత్ములగు ప్రజలు, పతివ్రతాస్త్రీ, స్త్రీవ్రతుడైన పతి- వీరిని సత్కరించుటయే 'దేవపూజ', దీనికి వ్యతిరేకమైనది "అదేవపూజ" అనిరి. మరియు ప్రథమ సముల్లాసమున- జ్ఞానస్వరూపునే పరమేశ్వరుడనియు దేవుడు అనియు నందురనిరి. ఇట్టి సర్వజ్ఞుల సుభాషితములే నన్నీ గ్రంథరచనకు పురికొల్పెను.

ఇది "వైశ్యమిత్ర" పత్రికయందు దాని ప్రథమసంపుటపు 12 వ సంచిక నుండి వరుసగ మూడవసంపుటపు మూడవసంచికవరకు ముద్రింపబడినది. అది గాంచిన పలువురు పుస్తకరూపమున బ్రకటింపవలెనని కోరుటయేగాక నామిత్రులు అష్టావధాన శతావధానములందందెవేసిన జేయియునగు "కవిచక్రవర్తి" "విద్వాన్" శ్రీ దోమా వేంకటస్వామిగుప్తగారు పలుమారు నన్ను హెచ్చరించుటచే నిది యీరూపమున వెలువడినది. దీని నెంతేని విపులముగ పాఠకుల మనంబులను హత్తుకొనునటుల జేయుతలంపుకలదుగాని కాగితము వెల విపరీతధరయగుటచే క్లుప్తీకరించితిని. హంసక్షీరన్యాయముగ వర్తించు విద్వన్మణుల యాదరమున పునర్ముద్రణమున బృహద్గ్రంథమొనర్తును.

సత్యరామాయణముయొక్క సారమరసి
ఆచరించెడిజ్ఞానుల కంజలిడుచు
భక్తితోనంకితంబిత్తు ప్రాజ్ఞులార!
దేశకళ్యాణమగునను దీక్షతోడ.

కవికేసరి, అద్దేపల్లి సత్యనారాయణ

# రామాయణమంటే?

## బాల కాండము

ఈశరీరము రథముగ, నింద్రియములు।
పదియు హయములుగను, బుద్ధి భవ్య రథికుఁ।
డవనియందు దశరథుఁడై అతిశయించె।
ఇంద్రియంబులు తన వశమందునుంట.

మానవుని శరీరమే రథము. 1. శ్రోత్రము 2. త్వక్కు 3. చక్షువు 4. రసన 5. ఘ్రాణము అను పంచజ్ఞానేంద్రియములును; 1. వాక్కు, 2. పాణి, 3. పాదము 4. పాయువు, 5. ఉపస్థ యను పంచకర్మేంద్రియములును కలసి దశేంద్రియము లనఁబడునవి పదిగుఱ్ఱములను, స్వాధీనము చేసికొని మనస్సు శరీర రథమును నడపును గనుక మనస్సునకు దశరథుడని పేరు. నిర్మలమైన మనస్సు తేజోవంతముగ నుండును గనుక తేజస్సుగల సూర్యుని నామముంచి సూర్యవంశజుఁడు దశరథుఁడని చెప్పుదురు.

నివృత్తి నిశ్చలతకు మార్గము. దానిని కౌసల్యయని దశరథుని భార్యగ చెప్పుదురు. అనగా నివృత్తి దశరథుని స్వాధీనమందుండుట యగును.

ప్రవృత్తి రూపిణిని కైకయందురు.

భక్తిరూపిణి సుమిత్ర యనబడును. నివృత్తి, ప్రవృత్తి, భక్తి అనువానిని (మూటిని) మనస్సు స్వాధీనమం దుంచుకొనుటచే – వానిని మనస్సు అను దశరథుని భార్య లందురు.

మనస్సగు దశరథుడు భక్తితో నున్నపుడు జ్ఞానము కలుగు చుండును. భక్తిని వదలఁగనే వివిధ లౌకిక వైదిక వ్యవహార ములందు మనస్సు తిరుగును. అప్పుడు జ్ఞానము తొలఁగును.

నివృత్తియగు కౌసల్యతోనుండ జ్ఞానము కలుగును. నివృత్తికి మనస్సు చంచలింప నవసరము లేదుగనుక జ్ఞానము స్థిరమగును. అందువల్ల మనస్సను దశరథునకు నివృత్తి యను కౌసల్యవల్ల జ్ఞానమను శ్రీరాముఁడు కలిగెను. మనస్సునకు భక్తివలన వివేకము కలుగును. ఆ వివేకమే లక్ష్మణుడని యన బడెను.

విచారము (ఆలోచన)ను శత్రుఘ్ను డనిరి. ప్రవృత్తి యనబడు కైకేయివలన వైరాగ్యమను భరతుఁడు పుట్టెను. అనగా — ఆ యా బుద్ధి మార్పులవలన, జ్ఞానము, వివేకము, విచారము, వైరాగ్యము కలుగుచుండును. సమాధినిష్ఠాగరిష్ఠు లకుగాని జ్ఞానము స్థిరముగ నుండదు. జ్ఞానికి లోకమందలి దృశ్యము లన్నియు నిమిత్తమాత్రములు. వానికి మోహ క్రోధము లవసరము లేదు. సచ్చిదానందమూర్తి యగును. జ్ఞాని జితేంద్రియుఁడగును. భోగప్రవృత్తి కలుగదు. మనస్సు చంచలమగుటచే భోగవాసనలకుతిరిగినను వానియందు సుఖాను భూతిని పొందదు. కనుక వెనువెంటనే వైరాగ్యము కలుగును. దీనినే భుక్తవైరాగ్యమందురు. అందువల్లనే కైకయను ప్రవృత్తి వల్ల వైరాగ్యమను భరతుడు పుట్టెననుట—

వశిష్ఠుడన శ్రేష్ఠవశుడని యర్థము. స్వవశుడు—తన యింద్రియములను వశమునందుంచుకొనువాఁడు. సంసారము దురంతమగు నొక మహాసముద్రము. అది యెండమావుల నెడి

నీటితో నిండియుండును. అందు భ్రమలను జలచరము లుండును. అవి మానవులను పీల్చి పిప్పిచేయును. సాధన చతు ష్టయ సంపన్నులగు యోగులుమాత్రమే జ్ఞానముచే సంసార సాగరమును దాటుదురు. "రమంతే యోగినోఽత్ర ఇతిరామః" జ్ఞానమునకు శ్రీరామచంద్రుడని నామము.

సత్యాసత్యములను తెలిసికొనుట వివేకము. సత్యా సత్యములను గ్రహింపజాలనంతవరకు జీవుడు అసత్యమును వదలి సత్యమును గ్రహింపజాలడు. సంసారసంబంధమైన ఆశ, కల్పన, శంక, స్తుతి, నింద మొదలగువానికి వశుడుగాక, ఆత్మ సంబంధమగు కరుణ, శాంతము, సమత్వము, క్షమ, దయ, ధైర్యము, శీలము మొదలగువానితో పరిపూర్ణుడగుట మానవత్వ లక్షణము. అది తెలిసికొనిన శుభలక్షణములు గలవానిని వివేకి యందురు. కనుకనే వివేకమును లక్ష్మణుడనిరి.

మానవునకు విషయాసక్తియే విషము. అదియే శత్రువు. అట్టి శత్రువును నాశనమొనర్చునది సద్విచారము=ఆలోచన గనుక విచారమును శత్రుఘ్నుడందురు.

జీవికి కాంక్షతగదు. కాంక్ష లేకపోవుటచే తృప్తి కలు గును. తృప్తియే సంపూర్ణము. సంపూర్ణమనగా భరణము. కావున పూర్ణత్వమును భరతుడందురు. వైరాగ్యము లేనివా డెవడును సంతుష్టుడు కాడు. నిరాకాంక్షుడును, నిరాకాంక్షు డైనంతమాత్రమునను పరిపూర్ణుడు కాడు. వైరాగ్యభరితుడు, దృశ్యాదృశ్య విశ్వమును దేహవాసనను సమత్వమున రూపు మాపువాడు పరిపూర్ణుడు. అటుల భరించువాడు గనుక భరతుడందురు,

దశరథుడను మనోరూపునకు పంచదుర్గములవలె నున్న పంచకోశములైన 1. అన్నమయ 2. ప్రాణమయ (వాయువు) 3. మనోమయ 4. విజ్ఞానమయ 5. ఆనందమయ కోశములు గలవు. మనోరూపుఁడగు దశరథుఁడు యీ యైదు దుర్గములచే చుట్టఁబడిన శరీరమందుండి భేదింప శక్యముకానట్టి దగుటచే అశక్యమైనదగుటచే – అయోధ్య యనెడి శరీరమందుండి రాజయ్యెను. మనోరూప దశరథునకు జ్ఞానోదయమను రాముఁ డుద్భవింపఁగనే పరమ కల్యాణప్రదమగు మోక్షము కరతలామలక మగును.

విశ్వాసము=నమ్మకమును విశ్వామిత్రుడందురు. సద్విషయములపై విశ్వాస ముంచుటవల్లనే జ్ఞానోదయ మగును. ధ్యానము– మునిత్వము– వల్ల దీక్షాశక్తి యేర్పడి జ్ఞానోదయ మగును. ధ్యానమునందు నిశ్చలత్వము, దీక్ష– ఇవి మిత్రులగుటచే విశ్వామిత్రుడయ్యెను.

కామ క్రోధాదులకు రూపము లేదు. విశ్వాసముతో ధ్యానించునపుడు కామమను మారీచుఁ డడ్డుకొనుచుండును. జ్ఞానమను రాముఁడే దానిని సంహరింప సమర్థుఁడు. విశ్వామిత్ర యజ్ఞమను విశ్వాసదీక్షకు కామాదు లడ్డురాకుండ సంహరించుటకు జ్ఞానమను రాముని పంపమని విశ్వాసమను దీక్ష మనస్సను దశరథుని కోరెను. దశరథుడు జ్ఞాన వివేకములనెడి రామలక్ష్మణులను విశ్వామిత్రునివెంట యాగ సంరక్షణార్థము పంపెను.

మార్గమధ్యమున భ్రాంతియను తాటక కనుపించెను. మొట్టమొదట దేనికైనను భ్రాంతియే ఆధారము. భ్రాంతి

తొలఁగినచో కామాదులను తొలగించుట తేలిక. కనుక ఆత్మ యందిమిడియున్న భ్రాంతిని మొదట తొలగింపవలెను. ఆత్మ యందు సంసారభ్రాంతి యిమిడియుండుటచే సంసారపదార్థము లందలి కోరిక దానికి కలుగుచుండును. సంసారభ్రాంతి నివృత్తి కానంతవరకు కోరికయను కామము నివృత్తి కాదు. భ్రాంతికి లోఁబడినవారు అంతు తెలిసికొనలేక యెల్లప్పు డందే క్రీడింతురు. ఆ భ్రాంతిని కనుగొనినవారు అదియొక ఇంద్రజాలము వంటిదనియు, మిథ్యయనియు గ్రహించి వెంటనే దానిని తొలఁగించుకొందురు. అట్టివారు కామాదులకు దూరులగుదురు. అట్లే రాముఁడను జ్ఞానము తాటకయను భ్రమను నిర్వాణ మను అస్త్రమున నశింపఁజేసెను.

రామ లక్ష్మణులు లా తరువాత విశ్వామిత్రుని యజ్ఞ శాలకు చేరిరనగ విశ్వాసమును జ్ఞాన వివేకములు రెండు కలసి కొనెనని భావము. అపుడు విశ్వాసచలనమునకు జ్ఞాన మిటుల బోధించెను. ఓ విశ్వామిత్రా! నీవు కామమును వదలజాల కుంటివి. నిన్ను కామరూప మారీచరాక్షసి వెంటాడుచుండెను. ఆత్మకును కామమునకును వాస్తవమగు సంబంధము లేదు. కామమునకు తావీయక జ్ఞానముపై విశ్వాసముతో మౌన దీక్ష పూనుము. అపుడు కామరూపుడగు మారీచుని జయింపఁ గలవు అని చెప్పఁగనే – విశ్వామిత్రుఁడు నిష్కాముఁడయ్యెను. కామరూపుడైన మారీచుఁడు నశించెను.

విశ్వామిత్ర యజ్ఞము పూర్తి యయ్యెను. అనఁగా వివేక, జ్ఞాన, విశ్వాసముల పని యచట ముగిసెను. అప్పుడు జ్ఞానమనెడి రామునకు శాంతమునుపొంద కోరిక కలిగెను.

కాని మార్గమధ్యమున దురాచారమను రాతినితన్ని సదాచార మను అహల్యనుగాంచి ఏకాంతమను మిథిలానగరముచేరెను.

సృష్టికి మూలకారణుడైనను ఆ సృష్టియందుండి నిర్లిప్తతతో ప్రవర్తించువాడు జనకుడు. జనకు డట్టి నిర్లిప్త సాధన మొనరించు ప్రదేశమే జనకపురి. నిర్లిప్తతనుండి జన్మించునది శాంతి. అట్టి శాంతియే సీత. జనకపురి యగు మిథిలయందు రాముడు ప్రవేశించెననగ నిర్లిప్తసాధనయందు జ్ఞానము ప్రవేశించె ననియు, అచట సీతను గాంచెనన శాంతిని చవి చూచెననియు భావము.

అపుడు అహంకారమను హార ధనస్సు తుంచెను. "నేనే; నావల్లనే యీపని యగును; నేను అందరికంటెను ఘనుడను; శూరుడను; వీరుడను;" అనుట యహంకార మందురు. అట్టి యహంకారమును దునుముట హారధనస్సును విరచుట—

మదము, గర్వము జ్ఞానోదయమువల్ల నశించును. రాముడను జ్ఞాని రూపమనెడి మద గర్వ పరశురాముని పొగ రడగించెను.

జ్ఞానమను రాముడు శాంతియను సీతను పరిగ్రహింప నిశ్చయము కాగానే దశరథాదులు జనకపురమునకు వచ్చిరి. అనగ మనస్సు నిశ్చలత్వము బొందెను.

కైవల్యమను కుశధ్వజుడు జనకుని సోదరుడు. అతనికి ముగ్గురు కూతులు గలరు.

నమ్రత యను ఊర్మిళ
విరతి యను మాండవి
సమత యను శ్రుతకీర్తి యనువారలై యుండిరి.

ఆముప్పురను లక్ష్మణ, భరత, శత్రుఘ్నులకు నీయ నిశ్చయించి

శ్రీరామునితో సీతకు
లక్ష్మణునితో ఊర్మిళకు
భరతునితో మాండవికి
శత్రుఘ్నునితో శ్రుతకీర్తికి పరిణయము లొనర్చిరి.

దీనినిబట్టి జ్ఞానమునకు శాంతి, వివేకమునకు నమ్రత, ఆలోచనకు సమత, వైరాగ్యమునకు విరతి అవసరము. అట్లే కూడెను. అట్టి కలయికయే మంచిది. విచ్ఛేదము లేనిదానిని వివాహమందురు. కనుక సందర్భానుసారముగ వాడఁబడెను.

శ్రు॥ అథాధ్యాత్మమ్। ప్రాణో వ్యానోఽపాన ఉదానస్సమానః। చక్షుశ్శ్రోత్రం మనోవాక్త్వక్। చర్మమాగ్ంసగ్ స్నా వాస్థి మజ్జా। ఏతదధివిధాయ ఋషిరవోచత్। పాఙ్క్తం వా ఇదగ్ం సర్వమ్। పాఙ్క్తేనైవ పాఙ్క్తగ్ం స్పృణోతీతి ॥

తైత్తిరీయోపనిషత్ - శిక్షావల్లి, సప్తమానువాకము.

# రామాయణమంటే?

## అయోధ్య కాండము

పంచభూతాత్మకంబైన ప్రాణులందు
ఉత్తమంబైన జ్ఞానాదు లుండెనేని
సురలు మానవు లంచును శోభగందు
అవియు లేకున్న రాక్షసులందురు భువిని.

అయోధ్యకు రాముని పట్టాభిషేక మొనర్ప దశరథుఁడెంచి ఆవార్త చెప్పుటకు వశిష్ఠుని రాముని వద్దకు పంపెను. అనఁగ దశేంద్రియముల త్రిప్పునట్టి మనస్సు తనకంటె శిష్టత గల అధిమనస్సును అయోధ్యకు జ్ఞానమను రాజును ప్రతిష్ఠింప గోరికగలదని రామునకు తెలుపఁబంపెను. ఐతే జ్ఞానమును చూచుటకు చతుర్విధ ప్రాకారములు గలవు. అవి 1. కర్మ 2. ఉపాసన 3. జ్ఞానము 4. జ్ఞానపు నిలుకడ యనునవి. కర్మను దాఁటగనే ఉపాసనకు మార్గము తెలియును. ఉపాసనను గడవఁగనే జ్ఞానము కనుపించును. ఈమూఁడు ప్రాకారములను దాఁటుట సులభమే! జ్ఞానపు నిల్కడయను నాల్గవదానిని నిగ్రహించుట కష్టము. వశిష్ఠుడు మొదటి మూడును సులభముగదాటి దీర్ఘాలోచన మొనర్చినమీదట నాల్గవదానిని చేరి జ్ఞానసంబోధన జరిపెను. మొదటి మూడును గురువువల్ల తెలిసికొనవచ్చును. నాల్గవదియగు జ్ఞానపునిలుకడ స్వానుభూతి-స్వప్రతిభ- వల్లనే యేర్పడును. స్వప్రతిభ యితరులవల్లరాదు. యోచనవల్ల కలుగునది. గాయకుడు గానము నేర్పునుగాని

స్వర లయ జ్ఞానము స్వకీయ ప్రతిభవల్లనే కలుగును. వైద్యుఁడు
మందులు చేయుట, రోగలక్షణములను చెప్పునుగాని, ఔషధ
ప్రయోగము, రోగనిర్ణయము అనుపానాదులు అనుభవమును
బట్టి చేయవలసినదే! అటులనే వశిష్ఠుఁడు రామునకు తాను
వచ్చినసంగతి చెప్పివెళ్ళెను.

కైక కీ వార్త తెలిసెను. వెంటనే మనోరూపమగు
దశరథునియందు ప్రవృత్తిరూపిణియగు కైక ప్రవేశించి జ్ఞాన-
వైరాగ్యములమధ్య భేదమాపాదించి జ్ఞానమును మనస్సునుండి
వేరుజేసి వైరాగ్యమనెడి భరతునే పట్టాభిషిక్తునిగ జేయ
నెంచెను. కాని జ్ఞానమునుండి వియోగము నొందిన మనస్సు
నకు స్మృతిభ్రంశ మొదవును. కనుకనే రాముని వియోగము
తలపునకు వచ్చినంతనే దశరథునకు స్మృతిభ్రంశము- మూర్ఛ
గలిగెను.

జ్ఞానమను రాముడిక అయోధ్యనుండి తొలగనెంచెను.
వివేకమను లక్ష్మణునికాపనియందిష్టము లేకుండెను. అపుడు
రాముడు లక్ష్మణునితో నిట్లనెను. లక్ష్మణా! తండ్రియభిప్రాయ
మును గుర్తించి ప్రవర్తించువాఁడుత్తమపురుషుఁడు; తండ్రి
యాజ్ఞాపించిన తరువాత నా ప్రకారము నడచుకొనువాఁడు
మధ్యముఁడు; తండ్రి యాజ్ఞాపించిన కార్యమును చేయనివా
డధముఁడు. కావున మహారాజాజ్ఞాపింపకముందే వనవాసమున
కేగుటకు నిశ్చయించుకొంటిని. ఇదియంతయు మిథ్య. మెర
పొక రెప్పపాటు కాలము కనుపించి యంతరించును. అటులనే
రాజ్యము, ధనము, బలము, ఆయువు మొదలగు నవన్నియు
క్షణికములు. శాశ్వతములు కావు. జీవుఁడు తన సమ్ముఖము

నందున్న మృత్యువును గానక కేవలము భాగ్యభోగముల చింతనమున మునిగియుండును. భార్య, బిడ్డలు, బంధువులు మొదలగువారికొరకగు యాలోచనాసముద్రమున నోలలాడు చుండును. అవి ఇంద్రజాలములని తెలిసికొనక అమిత బాధ లొందుచుండును. నేనెవరను? ఎటులవచ్చితిని? ఎందుకై ఏర్పడి తిని? ఏమి చేయవలయును? అను విషయములనుగూర్చి కించి త్తైన యోచింపక వాసనాచక్రములందు దగుల్కొని నిరంత రము తిరుగుచుండును. మిథ్యయగు ఈ శరీరమునకు, నేను, నాది, యను అహంకార మమకారములను జేర్చి వృథా శ్రమను పొందుచుండును. జీవుడు చేతనము, దేహ మచేతనము. జీవుడు నిత్యము, దేహ మనిత్యము. జీవుడు సుఖరూపము, దేహము దుఃఖరూపము. జీవుడు దివ్యతేజోమయుడు, దేహము అంధ కార సదృశము; కాంతి విరహితము ననెడిభావము విమర్శ నకు దూరము.

కామము, క్రోధము, లోభము, మోహము, అహం కారము నను నైదును పరమ శత్రువులు. ఆ శత్రు పంచక మును జయించుట పరమధర్మము. దశరథమహారాజు తన ప్రతి జ్ఞను మార్చుకొనుటకు సమయమురానీయరాదు అనెను. అప్పుడు లక్ష్మణుడు రామునితో – జ్ఞానసముద్రా! నన్ను నీవెంటనుండ ననుజ్ఞనీయుము అని వేడుకొనెను. తరువాత శాంతియను సీతయు రామునితో వనవాసమునకు వచ్చుటకు యనుజ్ఞను పొందెను. తదుపరి సీతారామలక్ష్మణులు నిర్భయ మను అరణ్యమునకు వెళ్ళసాగిరి. కొంతదూరమరుగ విద్యయను

భరద్వాజుడనగా ఉపరమ. ఉపరమ= స్వధర్మానుసారము దేనికిని దుఃఖమును కలిగించక, భోజనపదార్థములను ఆర్జించుకొనుట. అన్నపానములైనను ప్రాణరక్షణకు తగు మాత్రము సేవించుట. సీతారామలక్ష్మణులు భరద్వాజుని కలుసుకొనుటయన యుపరమదీక్షను గైకొనుట యగును.

ఆత్మజ్ఞానము తత్త్వపరిశోధనకై యుండవలయును; కాని ప్రతిష్ఠకొఱకై యుండరాదు. ఆత్మోద్ధరణార్థము తత్త్వజ్ఞానము నార్జింపవలయును. తత్త్వజ్ఞానముకొరకు జీవనధారణ మొనర్ప వలయును. ప్రాణరక్షణార్థము మాత్రము భుజింపవలయును. అందుకు తగినంతయే గ్రహింపవలయును. ఆయా పదార్థముల యార్జనయందు దేనికిని హానిని కలిగింపరాదు. ఈనియమములను మరచి కేవల మింద్రియతృప్తికొఱకు ప్రయత్నించువాఁడు విషయ విషమును భుజించినవాఁడగును. వానికి తృప్తి లేదు. తృప్తిలేనివానికి ఆనందము లేదు. ఆనందము లేని వానికి సుఖము లేదు. కనుక విషయలంపటుఁడు విషమును భుజించువాఁడనబడెను. అట్టివాఁడే జ్ఞానహీనుఁడు. ఇట్టిపరిశోధన రామ భరద్వాజులు జరిపిన పిమ్మట రామాదులు పయనించిరి. (జ్ఞానము జీవనాధార నియమ విమర్శ జరిపెను.)

సీతా రామ లక్ష్మణులు త్రివేణీసంగమముచేరి స్నానమొనర్చిరి. యమున, సరస్వతి, భాగీరథి యనుమూడు నదులను త్రివేణి యందురు. ఇడ, పింగళ, సుషుమ్న నాడులను మూటిని త్రివేణియందురు. యమున సరస్వతియను నదులు భాగీరథియందు కలియుచోటు త్రివేణీసంగమము.

ఇడ, పింగళ యను నాడులు సుషుమ్నయందు కలియుచోటు త్రివేణీ సంగమము. యోగులు సమాధిస్థితియందు పూరక కుంభక రేచకము లొనర్తురు. కుంభకశక్తిని అధికమొనర్చు కొనుటయే యోగసిద్ధి. అదియే ప్రాణాయామము. వాయు స్తంభనకు మూలాధారము. ఇట్టి కాలకృత్యములను రాముడు లొనర్చి ముందునకు పైనమైరి.

దమమును వాల్మీకి యందురు.

వాల్మీకియొద్దకు సీతారామాదులు వెళ్ళిరి. వాల్మీకి రామాదులను చూచి సంతసించి కుశల ప్రశ్నానంతర మిట్లు నెను. జ్ఞానమే రాముడు, శాంతమే సీత. జ్ఞానమందలి యంశ మగు వివేకమే లక్ష్మణుడు. ఆత్మమూర్తును నాకులభించుటచే నేను కృతకృత్యుడ నైతినని అనగా రాముడు సంతసించి కొంచెము విశ్రమించి పో నుద్యుక్తులై తాము వనవాసమున నివసించుటకు తగుతావు దెలుపుమని దమరూపుడగు వాల్మీకిని రాముడు కోరెను. సర్వ వ్యాపకుడవై జ్ఞానస్వరూపుడవైన నీకు నేను చెప్ప నవసరము లేదు. కాని నీకోరిక ననుసరించి చెప్పుచున్నాను. ఇచ్చటకు సమీపమున చిత్రకూటమను పర్వతమున్నది. అది మీరు నివసింప తగియుండు ననెను.

చిత్రకూటమనగా విలక్షణమై, ప్రత్యేకమైయుండు అణుమాత్రమును చలింపని పురుష స్వరూపము. నిర్వికార మును కూటమందురు. ఓ జ్ఞానమా! వివేకశాంతములతో స్థిరబుద్ధియను చిత్రకూటమందుండుమని యర్థము.

సీతారామలక్ష్మణులు వనవాసమునకేగిన వార్త

తెలియగనే మనోరూపుడగు దశరథుడు ప్రాణములు విడచెనన వ్యాకులపడి వాయులీలనొందెను. తరువాత భరతుడు రామునియొద్దకు వచ్చి అయోధ్యను పాలింపుమని అనేకవిధముల వేడెను. అపుడు రాముడు, భరతునితో - ప్రవృత్తియు జ్ఞానులకు దుఃఖదాయకము కాదు. ఏలనన దేహయాత్ర నిర్వహణార్థము సంసార సంబంధము కలిగియుండును. ఆ సంబంధము జ్ఞానదృష్టితో కలిగినది. తామరాకుపై జలబిందువు వలె ప్రవృత్తినంటక చరింతురు. అట్టివారికి రాగద్వేషములు కలుగవు. జితేంద్రియుడగు మహారాజునకును ప్రవృత్తియగు కైకేయికిని గల సంబంధము జ్ఞానుల సంసార సంబంధము వంటిది. కైకేయి వ్యవహారము విలాసమనియు, ఉపలక్ష్యము మాత్రమేననియు తండ్రిగారెరుగుదురు. నీవు వెళ్లుము; తల్లులను భక్తి శ్రద్ధలతో చూడుము; రాజ్యమందలి యే మానవుడును దుఃఖింపకుండునట్లొనర్పుము అని దయారూపములగు పాదుకల నొసగెను. అపుడు భరతాదులు అయోధ్యకరిగిరి. ఇది రామరాజ్య లక్షణము.

శ్రు॥ యాన్యనవద్యాని కర్మాణి। తాని సేవితవ్యాని నో ఇతరాణి। యాన్యస్మాకగ్ం సుచరితాని। తాని త్వయోపాస్యాని। నో ఇతరాణి॥

తైత్తిరీయోపనిషత్తు - శిక్షావల్లి, ఏకాదశానువాకము.

సత్యరామాయణము దీని చదువువారు
సాధనంబుచే జ్ఞానులై సమతఁజూపి
దేశకళ్యాణమొదవింత్రు దివ్యులగుచు
గాంధిచెప్పినరాజ్యము కలుగఁగలదు.

# రామాయణ మంటే?

## అరణ్య కాండము

సత్య శాంత్యహింసలు తగు సాధనలుగ
సర్వ మానవ సమతను చాటుచుండి
జ్ఞానమార్గము నెవ్వడు కలిగియుండు
వాడె ఋషియును దైవము వసుధయందు.

కర్మయను కాకము సీతయొక్క పాదమును ముక్కుతో పొడచి పారిపోయెను. అనగా శాంతమును బాధించెను. అంత రామునకు కోపమువచ్చి అక్రియ యను బాణమున కాకమును కొట్టెను. కాకము కన్నుల కా బాణము తగుల గుడ్డి దయ్యెను. కర్మ అంగవిహీనమయ్యెను. అప్పటినుండి నిష్కామము అధికముగ సకామకర్మకు దిగెను. అత్రిముని యను అకర్మవద్దకు రాముడు లరిగిరి.

ధృతిరూపిణిని అనసూయ యందురు. అనసూయ అత్రి మునిభార్య. రామునివల్ల అత్రియు, సీతవల్ల అనసూయయు, శాంత జ్ఞాన బోధలు వినిరి. పిమ్మట రాముడు లచటనుండి బయలుదేరి మార్గమధ్యమునగల వికర్మయను విరాధరాక్షసుని వధించి, శమరూపుడగు సుతీక్ష్ణుని చేరిరి.

కర్మ, అకర్మ, వికర్మ యని కర్మ త్రివిధములు. సకామ కర్మ సుకర్మయగును. నిష్కామ కర్మ అకర్మ యగును.

చును. దానికి జ్ఞానముతప్ప మఱొకమార్గము లేదు. నిశ్చల నిర్గుణ పరమాత్మకు భేద వ్యవహారము లేదు. మోక్ష మన మోచనము=దుఃఖ విమోచనము. దుఃఖము సమూలముగ నశించి తిరిగి యెప్పుడును కలుగని దానిని మోక్ష మందురు.

నిర్గుణ నిరాకార పరమాత్మ=ఏవిధమగు గుణముగాని స్వభావముగాని, రూపముగాని లేనిది, సత్వ, రజ స్తమోగు ణాతీతుఁడు, సర్వశక్తుఁడు, సర్వజ్ఞుఁడు మొదలగు నన్వర్థనామ ముల కాధారమైనది. అనగా జ్ఞానమే మూలము. అద్వైతబుద్ధి కలవాఁడు మాత్రము తనయాత్మకు పరమానందమును తెలిసి కొనును. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములను తరచి పరిశోధించి అనుభవించి, స్వాధీనమొనర్చుకొనుటయే శక్తి, దీక్ష, జ్ఞానము ననవలయును.

శ్రోత్రేంద్రియము= చెవిలో సూక్ష్మశబ్ద తన్మాత్ర యున్నది. అది లేకున్న వ్యర్థమే. త్వక్కు= శరీరమునకుగల స్పర్శగుణము. అది లేకున్న వ్యర్థమే. ఇట్లే చక్షురింద్రియము లకును సూక్ష్మరూప తన్మాత్రయున్నది. అట్లే జ్ఞానమునకును విషయ విమర్శక జిజ్ఞాసతో ఆనందము కలుగును. అంతియే గాని ఆనందమెచ్చటనుండియో వచ్చుటలేదు. ఎక్కడకో పోవుటలేదు. క్రొత్తగ పుట్టుటలేదు. మరల పోవుటలేదు. ఇటుల అగస్త్యరాముల సంభాషణములు ముగియఁగనే రామా దులు పంచవటికరుగ నుపక్రమించిరి.

పంచవటి= శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములను నైదుగల దానిని పంచవటి యందురు. ఈ యైదును మానవు లందు గలవు. వీనిని మంచికుపయోగించిన ఆనందము, చెడ్డ

కుపయోగించిన దుఃఖము కలుగును. సృష్టి యీ యైదింటనే యుత్పన్నమైనది, ఎట్లన-

శబ్దగుణ విశిష్టముతో ఆకాశము కలిగినది.
శబ్దము స్పర్శములవల్ల వాయువు కలిగెను.
శబ్ద స్పర్శ రూపములవల్ల అగ్ని కలిగెను.
శబ్ద స్పర్శ రూప రసములవల్ల జలము కలిగెను.
జలాంతర్గత గంధముతో కూడి అనగా- శబ్ద, స్పర్శ,
రూప, రస, గంధములవల్ల భూమిపుట్టెను.

ఈ యైదు తత్వములనే పంచభూతము లందురు. వీనివల్లనే జగత్తంతయు నేర్పడెను. ఈ దేహముకూడ ఈపంచతత్వముల కార్యమే. ఈ పంచతత్వములవల్లనే - శ్రోత్రము, త్వక్కు, చక్షువు, రసన, ఘ్రాణము అను పంచజ్ఞానేంద్రియములు కలిగెను. అట్టి పంచజ్ఞానేంద్రియముల సమ్మేళనమున జీవుడేర్పడెను.

జీవుని జీవాత్మయనుటకూడ కలదు. అహంభావమును విడచుట, దుష్టచింతనము లేకుండుట, కామక్రోధాదులకు లోను గాకుండుట, దేహాద్యభిమానములకు దూరుడగుట, దంభరహితు డగుట, సత్య దయాశాంతయుతుడగుట, స్తుతి వాక్యములకుబ్బక నిరభిమానుడగుట, బాహ్యాశుద్ధి, భావశుద్ధి కలిగియుండుట ఆత్మయొక్క లక్షణము. జీవాత్మ, పరమాత్మ యొక్కటే నను కొనుటయే జ్ఞాన పరిపక్వము. అట్టి పరిపక్వ జ్ఞానమే ముక్తికి సాధనము.

యమ, నియమ, ఆసన, ప్రత్యాహార, ప్రాణాయామాదులవల్ల మానవుడు విశుద్ధుడగుచున్నాడు. ధ్యాన, ధారణ, సమాధుల నవలంబించి శాంతిపదస్థితి గలవాడును, వివేకము, వైరాగ్యము, శమము, దమము, ఉపరతి, తితిక్ష, శ్రద్ధ, సమాధానము, ముముక్షుత్వముల నాచరించి – విశుద్ధాంతఃకరణము కలవాడును, శ్రవణ, మనన, నిధి ధ్యాసల వలన తత్త్వ సాక్షాత్కారము పొందినవాడును మహనీయుడగును. వీటి వివరములివి:

1. ప్రతి ప్రాణియందును, దయకలిగి సత్యమును పలుకుచు, ఇంద్రియనిగ్రహము కలిగి యుండుటను యమ మందురు.

2. శౌచము, సంతోషము, మితభాషణము, సద్విచారము, మొదలగువానిని నియమ మందురు.

3. పద్మాసనాది యాసనముల నభ్యసించి, ఆచరించుటను ఆసన మందురు.

4. మనస్సును తనవశమునందుంచుకొని, విషయవాంఛలవైపుకు పోనీయకుండుటను– మనస్సును సక్రమ కార్యములవైపునకే పోనిచ్చుటను ప్రత్యాహారమందురు.

5. శ్వాసనడకను నియమము మొనర్చుకొనుచు పూరక కుంభక రేచకముల నభివృద్ధిపరచుటను ప్రాణాయామ మందురు.

6. చిత్తము నేకాగ్రతగ నుంచుటను ధారణయందురు.

7. దృష్టిని హృదయమువైపునకు మరల్చి నిలుపుటను ధ్యానమందురు.

8. అవయవములను కదల్పక అంతఃకరణను కేంద్రీక
రింపజేసి తన్మయత్వమున నుంచుటను సమాధియందురు.

9. మంచి చెడ్డలను, సత్యాసత్యములను వివేచించు
టను వివేకమందురు.

10. ఇహపరలోకములు, దేవుడు దయ్యములు, పుణ్యా
పాపములు, భోగములు మిథ్యయని తలచి వాసనలనుచేర
కుండుటను వైరాగ్యమందురు.

11. మిథ్యాకల్పనలకు, మనస్సున తావీయకుండుటను
శమ మందురు.

12. చక్షురాదీంద్రియములను విషమ విషయ రూపా
దుల వైపునకు పోనీకుండుటను దమ మందురు.

13. సత్కార్య, సద్ధర్మ, అనుష్ఠానరతుఁడగుటను ఉప
రమ యందురు.

14. చలి, వేఁడి, మానావమానములు, సుఖదుఃఖ
ములు, మొదలగువానిని సమభావమున నొకేవిధముగ చూచు
టను, ఆచరించుటను తితిక్ష యందురు.

15. సత్కార్యములను పట్టువిడువక చేయుటను శ్రద్ధ
యందురు.

16. మంచి నియమములను మనస్సున మననమొనర్చు
కొనుచు, చేయుటను సమాధానమందురు.

17. ఎల్లప్పుడు ఆనందముగ నుండుటను ముముక్షుత్వ
మందురు.

18. సద్విషయములను వినుటను శ్రవణమందురు.

19. పరధ్యానమునకు తావీయక, సద్విషయములను పదింబదిగ స్మరించుటను మననమందురు.

20. సద్గ్రంథ విషయములకు, వినెడి సత్సంగతులకు విరుద్ధముగ ప్రవర్తింపకుండుటను నిధిధ్యాసయందురు.

21. మానసికశక్తిని విజృంభింపఁజేసి వివేకజ్ఞానములతో సంచరించుటకు జీవైక్యమును నిశ్చయించుటను సాక్షాత్కారమందురు.

22. ఋజువర్తనుని ఋషియందురు.

23. శరీర మానసికములకు దుర్బలత్వమును రానీయక సత్కార్యముల దీక్షనువిడువక నెరవేర్చుటను శక్తియందురు.

ఇవి జ్ఞానమునకు సత్ప్రవర్తనకు సలక్షణ జీవితమునకు మూలస్తంభములు. వీనినిమించి సత్ప్రవర్తనకు భిన్నమైన వానిని కొన్నిటిని కల్పించి, తమనుతాము ఆస్తికులమని భావించుకొనుచు సమభావము లేని - మానవత్వమునకు భిన్నముగ ప్రవర్తించు కొందరు, సామాన్యప్రజలను వంచనచేయుచుందురు.

ఆత్మ: అతతేర్వా, ఆప్నోతేర్వా, అత్తేర్వా అని శంకరాచార్యుడన్నాడు. ఆత్మ యునికిని గుర్తించినవారు ఆస్తికులు. కాని ఆస్తియున్నవారు, తమ ఆస్తిని తాము మోయలేక అనుభవింపలేక - ఇతరుల నేర్పరచుకొన్నవారు, ఆస్తియెంతయున్నను తామనుభవింపక, ఇతరుల కొసగక, తృప్తిపడక, ఇతరులను పీడించువారే నేడు ఆస్తికులుగ యెంచబడుచున్నారు.

రాముడిట్లులుండ హింసా, తృష్ణల రూపమైన శూర్పణఖ రాముని మోహించెను. వెంటనే వివేకమను తన సోదరుడగు లక్ష్మణుడనబడి శూర్పణఖయొక్క ముక్కు చెవులు కోసెను. వివేకదృష్టి కలుగగనే తృష్ణకు ప్రాయశ్చిత్త మయ్యెనట. తృష్ణ యవమానముపొంది, మోహగుణములైన ఖర దూషణులను రామునిపైకి పంపెను. రామాదులు మోహ మునకు తావీయకుండుటచే వారిరువురు నిర్మూలమయ్యెను.

తృష్ణ=ఆశయను శూర్పణఖ అజ్ఞానమను రావణుని యొద్ద కరగి జ్ఞాన వివేకాదులవల్ల ప్రజలు చెడుచున్నారుగనుక వారి నాశనమునకై తానొనర్చిన కృషినిచెప్పి వాటిసంహార మునకై ప్రోత్సహించెను. అంతట రావణుడు కామమను మారీచునిపిలచి—ఓమారీచా! నీశక్తిసామర్థ్యములవల్ల, జ్ఞాన వివేకాదులవద్దగల శాంతమను సీతను తోడ్తెమ్మనెను. జ్ఞానా దుల పేరుచెప్పగనే కామమునకు భయముకలిగెను. కాని అజ్ఞాన ప్రోత్సాహమున కామము శాంతమును తోడ్తెచ్చుట కొప్పుకొనెను. తరువాత కామము మాయరూపమున శాం తము దరికి పోయెను. కాని జ్ఞానదృష్టిచే నశించెను. శాంతము లేకున్న జ్ఞానవివేకములు నిలువజాలవని అజ్ఞానమున కవగత మయ్యెను.

మాయనుదరుము ధ్యానమున నున్నప్పుడు జ్ఞానము నకు వివేకము దూరమయ్యెను. జ్ఞానవివేకములు తొలగి నప్పుడు శాంతమును అజ్ఞానము తనవశ మొనర్చుకొనెను.

శాంతమున జ్ఞానము స్థానభ్రష్టత్వమొనర్చి తీసికొనిపోవుచుండ మార్గమధ్యమున ధర్మరూపుడను జటాయువు అజ్ఞానముతో పోరాడి తనరెండు రెక్కలను గోల్పోయి పడిపోయెను. అంత రావణుడు సీతను తీసికొనిపోయెను. అనగా అజ్ఞానమును జ్ఞానమే జయింపగలదుగాని మఱేదియు జయింపజాలదు గనుక యిచట అజ్ఞానమే జయించెను. రామలక్ష్మణులు శాంతమును గోల్పోవంగనే మతిభ్రమణమున తిరుగుచు జటాయువువల్ల సీతసంగతి తెలుసుకొని మార్గమున బోవుచుండ శబరియాశ్రమము కనిపించెను.

శబరి=ప్రేమ, ప్రీతిరూపిణి. ప్రేమ యెప్పుడును విషయములమీదికే పోవుచుండును. విషయములు సుఖరూపితములు. కనుకనే ప్రేమను చండాలమందురు. నీచమగు విషయములపైకి పోవు ప్రీతికి జ్ఞానము దూరము. జ్ఞానముతో కూడిన ప్రీతినే వివేకులు విశ్వసించవలెను. శబరినివీడి రామాదులు పంపాసరోవరము చేరిరి.

మహాపురుషులహృదయమును పంపాసరోవరమందురు. అచట నిష్కామమను నారదుడు కనుపించెను. జ్ఞానము నిష్కామమును గూడి యానందించెను. పిమ్మట జ్ఞానవివేకులు కిష్కింధ కరగిరి.

శ్రు॥ సత్యేన లభ్యస్తపసా హ్యేష ఆత్మా
సమ్యజ్ జ్ఞానేన బ్రహ్మచర్యేణ నిత్యమ్,
అన్తశ్శరీరే జ్యోతిర్మయో హి శుభ్రో
యం పశ్యన్తి యతయః క్షీణదోషాః॥

శ్రు॥ సత్యమేవ జయతే నానృతం సత్యేన
పన్థా వితతో దేవయానః యేనాఽఽ-
క్రమన్త్యృషయో హ్యాప్తకామా
యత్ర తత్సత్యస్య పరమం నిధానమ్॥

శ్రు॥ ఇన్ద్రియాణాం పృథగ్భావ
ముదయాస్తమయౌ చ యత్
పృథగుత్పద్యమానానాం
మత్వా ధీరో నశోచతి॥

కఠోపనిషత్ - ద్వితీయాధ్యాయము, తృతీయవల్లి.

# రామాయణ మంటే?

## కిష్కింధా కాండము

దుష్టశక్తు నెవ్వడు త్రోలగలడో
పరులధనమున కెవ్వడు పాలుబడడో
జీవశక్తికి తగినంత చేర్చగలడో
వాడె యుత్తము డనబడు వసుధయందు.

లోభియను వాలి భయమున సంతోషమను సుగ్రీవుడు సత్సంగమను హనుమంతునితోడ నొక ప్రదేశమున నివసించుచుండెను. అచ్చటకు రామ లక్ష్మణులు వచ్చుచుండుటను సుగ్రీవ హనుమంతులు చూచిరి. సుగ్రీవుడు బైట బడినచో అన్నయగు లోభి వశమగుదునని భయపడి సత్సంగుడను హనుమంతునిపంపి రామ లక్ష్మణులను తనయొద్దకు తెప్పించుకొనెను. రామాదులకు సుగ్రీవుడు తన యన్నయగు లోభి యొక్క చరిత్రనుచెప్పి, అందువల్ల తాను దాగవలసి వచ్చినదనెను. అది వినిన రాముడు వాలిని కూలవేసెను. (లోభత్వమున సంతోషము దాగుకొనెను. కాని జ్ఞానము రాగానే లోభత్వ మంతరించును. సంతోషము పెల్లుబుకును.) తార తితిక్షారూపిణి. (అనగా క్షమ, శీత, గ్రీష్మములను, సుఖదుఃఖములను సమముగ నెంచునది క్షమ=తితిక్ష) తారను సుగ్రీవుడు కూడెనన సంతోషము క్షమను పొందెను.

మానవు లెల్లరను సమగ్రి దృశ్య రూపమున గుర్తించి విషయ పరిశోధనమొనర్చి మోహాతీతులై యుండుటే జ్ఞానము. అదియే గురువు. గురియుండి ప్రవర్తించునటులొనర్చుటే గురువు. వెలుతురువల్ల నేత్రములు ప్రకాశించును. చీకటివల్ల నేత్రముల ప్రకాశము తొలగును. అటులనే జ్ఞానము వల్ల ఆత్మ ప్రకాశించును. పరమానంద భరితమగును. మనోవశుడైనవాడు కటిక చీకటిలోపడి దుఃఖించును. లోభియను వాలి దీర్ఘకాలముండ సర్వప్రయత్నము లొనర్చెను. పాప కార్యము లొనర్చువాడెంత శీఘ్రముగ నశించిన అంతమేలు. ఏలనన- వాడు జీవించియున్నంతకాలము పాప (ప్రజాపీడ) కార్యము లొనర్చుచుండును. వానిని చూచువారలును పాప రతులగుదురు. కనుక లోభమునశింపవలెనని జ్ఞానమగు రాముడనెను.

స్థూలసూక్ష్మ శరీరముల సంయోగము జన్మము.
స్థూల సూక్ష్మ శరీరముల వియోగము మృత్యువు.
స్థూల శరీరమనగా- ఈ కనుపించు శరీరము.
సూక్ష్మశరీరమనగా- కనుపించనిది. జీవుడు=గాలి.

ఇట్టి జనన మరణములవల్ల కలుగు సుఖ దుఃఖములు భ్రమ జన్యములు.- అక్రోధమును అంగదరూపుడనిరి.

---

వాలినిచంపి సుగ్రీవునకు పట్టాభిషేక మొనర్చి అంగదుని యువరాజుగ చేసెననగా- లోభమునుచంపి, సంతోషమును నిలిపి, అక్రోధమును చేర్చెననుట యగును. పిమ్మట రామాదులు పర్వతోపరిభాగమున గల స్ఫటిక శిలాతలమున, నివ

సించిరనుట యనగా- నిష్కామ కర్మమునను ఉపాసనవలనను చిత్తము నిర్మలముగ నుండును. చాంచల్య రహితమగును. అట్టివాని చిత్తము స్ఫటికమునుమించి స్వచ్ఛముగ నుండును. కనుక స్ఫటిక శిలయనిరి.

జ్ఞానసూర్యు డుదయించినయెడల మానవుని చిత్తమందలి వాసనాతృణములు శుష్కించి దగ్ధమగును. వర్షజల మాకాశమునుండి వచ్చునపు డెంతయో శుద్ధముగనుండును. కాని యాజలము భూమిపైబడి, ఇతరపదార్థముల సంయోగమువలన కలుషితమగునట్లె, జీవుడు విశుద్ధ స్వభావుడు, మాలిన్యరహితుడు. కాని యవిద్యాసంబంధమువలన మాలిన్యముపొందుచుండును. సూర్యుడు మాలిన్యజలమును శుష్కింపజేసి తనలో చేర్చుకొని పరిశుద్ధమొనర్చినటులే-జ్ఞానసూర్యుడు అవిద్యను నాశనమొనర్చును. నిశ్చింత మహానమువల్ల మతి స్థిమితమేర్పడును. జ్ఞాననిశ్చయమగును. సంకల్ప కేంద్రీకరణమున జీవుడు, జ్ఞానము (దేవుడు) వేరుగాదను నిశ్చయమగును.

సంతోషమును సుగ్రీవుని యాజ్ఞనుపొంది, వానరులు సత్సంగరూపుడైన ఆంజనేయునితో సీతాన్వేషణమునకు బైలుదేరిరి. పలుచోట్ల నన్వేషించిరి గాని సీత కానరాదయ్యెను. సముద్రమువరకు వెదకిరి సీతజాడయే లేదు. అచల స్వయంప్రభ=స్వశక్తి కనిపించెను. అకూరుడను అంగదుడామెను సీత జాడ యడిగెను. అంత నామె యంగదునితో-"శాంతమున జ్ఞానముగైకొని శంకయను లంకకు తీసికొనిపోయెను" అనెను.

సముద్రముదాటుట కనుపకుచోటు ఏదాయని వానరులు సముద్రతీరమున తిరుగుచుండ సంపాతియనబడు సత్త్వస్వరూపుఁడు కనిపించెను. ధర్మస్వరూపుఁడగు జటాయువు సోదరుడే సత్త్వస్వరూపుఁడగు సంపాతి. అకూ్రరుఁడను అంగదునితో సత్వరూపు డిట్లనెను. మహాపురుషులు సత్వధర్మముల నిపుడు వదలిరి. రజోగుణ తమోగుణముల నాశ్రయించిరి. ఇందువల్ల మానవలోకమునకు హానికలుగుచున్నది. అందువల్లనే ధర్మ మడవులబట్టెను. సత్త్వగుణము సముద్రముఁజేరెను. శాంతి సముద్రము దాఁటెను. జ్ఞానము నిశ్చలము లేకుండెను. వివేకము వంతనొందుచుండెను. అకూ్రరునకు నిలకడలేదు. సంతోషము విపత్తునపడెను. ఇట్లే అనేక మనేక మార్గముల బట్టెను.

శంకయను లంకనేలు అజ్ఞానమనురావణుడు, ఆశయను ఆవరణను కల్పించి కాపుంచెను. కనుక శంకను జయించుట కరగుటే కష్టము.—అకూ్రరా! తగుసమర్థుడుగాని యాశను దాటి కామముల జయించి శంకనుజేరి శాంతమును జూడ జాలడు. అట్టివానినే పంపుము.

# రామాయణ మంటే?

## సుందర కాండము

పంచకోశము లింద్రియ పంచకమును
పంచభూతములును జేర ప్రాణులగును
అందుజ్ఞానులన్ సురలని యండ్రు భువిని
పుణ్యపురుషులు వారలు పూజ్యులరయ॥

అక్రోధుఁడను అంగదుడు మొదలగువారలు, ఆశను దాఁటి, శంకను జేరి శాంతమును తెలిసికొనగలవార లెవరా యని యోచింపసాగిరి. కాని నేనాపని చేయుదునని ముందుకు వచ్చినవారు లేరైరి. అంతనంగదుడు, ఆంజనేయునిపిలచి-నీవే ఈపని చేయఁగలసమర్థుఁడవు. నీకంటె వేరొకరీపని చేయఁజాల రనెను. దానికాంజనేయుఁడంగీకరించి యచటివారికి ప్రణమిల్లి, రామాదులనబడు జ్ఞానాదులను మనస్సున నిలిపి, – లంఘించి ఆశనుదాఁటి శంకను జేరెను. ఇటుల సముద్రమునుదాటి లంకనుజేరి శాంతియను సీతకై యన్వేషించుచుండ, విహిత కర్మయను విభీషణుఁడు కనిపింప వానివలన సీత అశోక వృక్ష మున్క్రింద నున్నదని తెలిసికొనెను. అశోకమనగా క్షణిక సుఖ మొసగునది. ఆ యశోకవృక్షమును జేరి సీతను గాంచి, ప్రణ మిల్లి, జ్ఞానశబ్దమయ రూపకమనబడు నుంగరము నొసఁగెను. అనఁగా శాంతమును వీఁడి, జ్ఞానము నిలవదు. వేరైనట్లున్న ను

త్వరలోనే కలియును. అను విషయమునుచెప్పి, సెలవుఁగోర, శాంతము, సత్సంగుడను హనుమంతునకు, శ్రద్ధయను శిరో భూషణము నొసగెను. (సత్సంగాదులవల్ల జ్ఞానము శ్రద్ధతో శాంతమును జేరవలెననుట.) హనుమంతుఁడామె యాజ్ఞను పొంది, లంకను తొలగింప అజ్ఞానజన్యములగు వికారములైన రాక్షసులను కొందరను సంహరించెను. అదివినినరావణుడు రాగరూపమను ఇంద్రజిత్తును సత్సంగసంహారమునకు పంపెను. ఎవరినుండి సత్సంగత్వము తొలఁగినను అజ్ఞానమునకడ్డుండదు గదా? రాగరూపుడగు మేఘనాథుడనువాఁడు రాగానే సత్సం గత్వమునకు వికలత్వము కలిగెను. ఆమోహమున ఆంజనే యుఁడు కొంతతడవుండ-సత్స్వరూపమను సంపాతి విష యము స్మరణకువచ్చి స్వస్వరూపము నొందెను. అప్పుడు ఇంద్రజిత్తుయొక్క రాగబంధనము వీడెను. వెంటనే ఆంజనే యుడు లంకాపట్టణము దగ్ధమొనర్చెను.

(శంకను నశింపజేసెను) ఆశమను సముద్రము నాంజ నేయుఁడుదాఁటి, వానరముఖ్యులను కలిసికొని, జరిగినవృత్తాం తమును తెలిపెను. అదివిని వానరులు సంతసించిరి. వెంటనే జ్ఞాన స్వరూపుఁడగు రామునివద్దకరగి, జరిగినదిచెప్పి, నిద్రా హారములులేక శుష్కించి విలపించుచున్న సీత స్థితి తెలిపి, శ్రద్ధయను శిరోమణి నొసఁగి ప్రణమిల్లెను. ఆంజనేయునివల్ల శ్రద్ధను పొందిన రాముఁడు, వెంటనే సైన్యముతో సముద్ర తీరమునకు చేరెను.

అజ్ఞానమను రావణునకు విహితకర్మయను విభీషణుడు— జ్ఞానము విహితకర్మ రూపమునజేరి చెప్పుటను విభీషణుఁడం

దము. అట్టి విహితకర్మ - అజ్ఞానమను రావణునితో - రాగ క్రోధములను నమ్మకుము. శాంతమును జ్ఞానమునఁజేర్చి ధ్యానింపుము. లేకున్న నశింతువు. జ్ఞాన ధ్యానములను వీడి వాక్యవ్యయమునకు దిగుట నాకిష్టములేదు. అనగా విహిత కర్మ యేమని బోధించుచున్నది? ఓ అజ్ఞానమా! రాగద్వేషా దుల్లైన ఇంద్రజిత్తు మొదలగువారిని వదలుము. శాంత జ్ఞాన ముల ధ్యానింపుము. కాకున్న జ్ఞానము అజ్ఞానమును నశింప జేయును. వాగ్వ్యయముకంటె ధ్యానముమంచిది. అందువల్ల మనోదార్ఢ్యమేర్పడును. మనోదార్ఢ్యమే జ్ఞప్తికి మూలము. జ్ఞప్తియొక్క సద్వినియోగమే జ్ఞానము. జ్ఞానవిస్తరణ వినియో గమే దైవత్వము=దేవుడు. అంతకంటె మంచి మరేమికలదు? నా ధర్మవిధిని నీకు చెప్పితిని.

అది సరిపడని యజ్ఞానమంతట విభీషణుని బోధ వినక నిందించెను. "నేనేగొప్ప, నేచేయుపనియేఁగొప్పది. నా మా టలే గొప్పవి. నే చెప్పినటుల చేయవలయును" అనునదెవరి యందుండునో వారే అజ్ఞానమునకు కర్తలు. అట్టివారొనర్చు పని అజ్ఞానపుకర్మ. అట్టికర్మలు మానవులందు భేదభావమును చూపుచుండును. అట్టి భేదభావమును చూపు గ్రంథములు త్పన్నమై శాస్త్రములపేరున ఆ కర్మలను వెన్నంటియుండును. అజ్ఞానమందే కర్మయిమిడి యుండును. నేనకర్తను. నిర్గుణుడ ను. నిష్క్రియుఁడను అను స్థితికి నిష్కామమేర్పడును. అపుడు కర్మయుండదు. కర్మయున్నను నాశనమగును. నిమిత్త మాత్రుఁడుగనుండి యొనర్చుపని నిష్కామమే" అనుచున్న

విభీషణునికి సానుభూతి చూపక నిప్పులు త్రొక్కుడి క్రోధివలె చిందులువేయుచు క్రుద్ధుడై మరి మరి నిందించెను. విభీషణుడు చేయునదిలేక రాముని చేరెను.

శ్రు॥ ఇన్ద్రియాణాం పృథగ్భావ। ముదయాస్తమయౌచ యత్।
పృథగుత్పద్యమానానాం। మత్వాధీరో నశోచతి॥

కఠోపనిషత్-ద్వితీయాధ్యాయము, తృతీయవల్లి.

# రామాయణమంటే?

## యుద్ధ కాండము

శ్రు॥ ఆత్మానమన్తత ఉపసృత్యస్తువీతకామం ధ్యాయన్న ప్ర
మత్తోఽభ్యాశోహయ దస్మై సకామస్సమృధ్యేత
మఃస్తువీతేతి యత్కామస్తువీతేతి. [యత్కా-

ఛాందోగ్యోపనిషత్తు-ప్రథమప్రపాఠము, తృతీయఖండము ౧౨.

జ్ఞానమను రాముడు నిధిధ్యాసలను వానరులు మొదలగు వారితో సముద్రతీరమును చేరి తానచటకు చేరినటుల గుర్తుగ నుండుటకై (జ్ఞానము ఆశయనుదాని నరికట్టగలదు) నున్నటిరాతి నొకదానిని నెలకొల్పి (స్థిరత్వమను చిహ్నము) దానిపై గురినిలుపుటకై ఆ లింగమును గురువని (స్థిర చిత్త ధ్యానము) తానచట నెలకొల్పినటుల తనపేరందిముడునటుల రామలింగేశ్వరస్వామియని పేరిడి (మానసిక శిక్షణాలయము) వానరాదుల మనస్సున దీక్షాసక్తులు కలుగుటకై గురి నిలిపి ప్రార్థింపగోరి తానును అటులొనర్చెను. అపుడు లక్ష్మణ విభీషణ సుగ్రీవాదులును ప్రార్థించిరి. అపుడు విభిన్నశక్తు లేక మయ్యెననుట యగును. జ్ఞానముకలిగిన ఆశనుదాటుట సులభము. ఆశాసముద్రమునకు జ్ఞానలీలయను సేతువేర్పడెను.

వానరులతో రామాదులు ఆశనుదాటనుండుట మతియను మందోదరికి తెలిసెను. (జ్ఞానోదయమగునపుడు మతివివేకవంతమగును.) అంతట మందోదరి రావణునితో- "నాథా,

శ్రీరాముడు సామాన్యుడుకాడు. ఏమని తలంచితిరో, శాంతి స్వరూపిణియగు సీతనువదలి యుండజాలడు, సీత స్వయంవర కాలమున జరిగినది మీకు తెలిసినదే! ఎందరో రాజాధిరాజు లను మీరు జయించితిరిగదా? అహంకారధనువును మీరు కొంచెమైన కదల్పగలిగితిరా? రాముడు స్వయంవర సభను ప్రవేశింపగనే అహంకారధనువు తనంతతాను భగ్నమయ్యెనను నదిగుర్తుకు తెచ్చుకొనుడు! సీతయెవరు? శాంతము—శాంతమే శక్తి, అదియే ప్రాణికి మూలము. కనుకనే ఆదిశక్తియందురు. శాంతశక్తి చిత్తమును స్థిరమొనర్చును. అదిలేకున్న చపల చిత్తులై, వ్యర్థులగుదురు. మీకింతవరకు శాంతము గూడకుండు టచే మీయొక్క—శక్తి విదితమగుచుండెను. ఇకనైన మీరు శాంతమును జ్ఞానముదరికి చేర్చుడు. లేకున్న జ్ఞానమను రాముడు లంకలో ప్రవేశించును. అపుడు మీరుండుటకు తావె చట? (జ్ఞానముగలచోట నజ్ఞానమెటులుండును?) కామ, క్రోధ లోభ, మోహ, మద, మాత్సర్యములు, రాగ, ద్వేష, సుఖ దుఃఖములు, పశు పక్షి క్రిమి కీటకాదులన్నింటను గలవు. మనుష్య జీవితము వానికంటె నుత్తమ మార్గావలంబనమున కేర్పడెను. ఆ యుత్తమపద్ధతియే జ్ఞానార్జనము. అది గానకున్న వ్యర్థము. వ్యర్థమేగాదు, ఉత్తమ మానవజాతికి వేరుపురుగు. అందులకే మీరు రాముని శరణు పొందుడు." అంతట మతి యొక్క— బోధనకు అజ్ఞానియనురావణుడు కుపితుడై, "ఓమతీ— నీయూహ సరియైనదికాదు. స్త్రీబుద్ధినినమ్మి బాగుపడినదెవరు? నీవిచటనుండి వెడలిపొమ్ము." అని గర్జింప భయపడి మందో దరి వెడలిపోయెను. అజ్ఞానము సన్మతిని జయించెను.

సముద్రతీరమందున్న రామాదులలో రాముడు రాజ ధర్మముననుసరించి (జ్ఞానపద్ధతిని) అంగదుని రావణుని వద్దకు రాయబారము పంపెను. అక్రోధుడను అంగదుడు లంకకు వెళ్ళి రావణుని జేరి– అకర్మణ్యులమైన మా వానరులలో కొందరను రాముడు జేర్చి సముద్రతీరమునఁ జేరియుండెను. మాలో నొక ని లంకకుబంప వాఁడు నీపురమంతయు భస్మమొనర్చెను. రామాజ్ఞ లేకపోవుటచే నిన్నుపట్టి తేఁజాలక పోయెను. కనుక నిఁకనైన నీవు పశ్చాత్తాపముచెంది నావెంటరమ్ము. దయా మయుఁడైన రాముడు నిన్నురక్షించును. అనఁగనే రావణుడు తోఁకతొక్కిన త్రాఁచువలెలేచి– ఓరీ అధమా! నీవా నాకు నీతులుపదేశించునది? నీవిచటనుండి లేఁచిపొమ్ము. నీరాముని నేనెరుగనా! నారాయణ శబ్దమునుండి 'రా'– నమశ్శివాయ శబ్దమునుండి 'మ' లను తీసి పేరు బెట్టుకొనిన సంకర నామ ధారుఁడు. పేరునుంచియు సంకరత్వముగలవాఁడు నీబోఁటి కోతిమూకకు ఘనుడేయని నానాదుర్భాషలాడెను. అంత నంగదుఁడచటనుండి వెడలి రాముని జేరి జరిగినదంతయుఁ దెలి పెను. రాముడదివిని వానరులు లంకకరగి రాక్షసుల (వికార ముల)తో యుద్ధమొనర్ప నాజ్ఞాపించెను. అపుడందరును లంక కరగిరి. అకర్మయనువానరులకు వికారములనురాక్షసులకు ఘోర యుద్ధము సాగెను. అందు రాక్షసులసేనలు మడయు చుండిరి. అది తెలిసిన రావణుడు రాగరూపుడైన ఇంద్రజిత్తును యుద్ధమునకు బంపెను. రాగము ఆసక్తి యనుబాణమును ప్రయోగింప వివేకమన్న లక్ష్మణుడు మూర్ఛిల్లెను. అది తెలి

సిన విభీషణుడను విహితకర్మరూపి-రాముని జేరి, మహానుభావా! లంకలో అనురాగరూపుడైన సుషేణ నామధారుడగు వైద్యుడున్నాడు. అతని నిచ్చటకు రప్పించినచో లక్ష్మణుని మూర్ఛనుండి తేర్చునవెను. అపుడటులొనర్ప ఆంజనేయుని రాముడాజ్ఞాపించెను. అంత హనుమంతుడు వెంటనే లంకకరగి అనురాగమను సుషేణుని తెచ్చి శ్రీరాముని సన్నిధినుంచెను.

(అజ్ఞానము చెంతగల అనురాగము సుజ్ఞానముదరిజేరగనే అకార్యములశక్తి తగ్గి సుకార్యములశక్తి పెరుగును.) అపుడు అనురాగము లక్ష్మణునిచూచి రామునితో - వివేకరూపుడగు లక్ష్మణుడు మరణించలేదు. అనాత్మ పదార్థములయందాసక్తి కలుగుటచే వివేకము తబ్బిబ్బగును; కాని నశింపదు. ఆయవస్థను మూర్ఛయందురు. రాగరూపుడగు మేఘనాదునియొక్క—ఆసక్తియను శక్తిబాణముచే వివేకము బంధింపబడెను=మూయబడెను. ఇపుడు రాగాసక్తుల శక్తిని తొలగించునది వేదములు. ఆత్యాగశక్తిముందు రాగశక్తి తొలగును. దానితో వివేకము యథాస్థితి యందుండును. కనుక సచ్ఛాస్త్రములనబడు గంధమాదన పర్వతమునగల శృతియను సంజీవనిని తెచ్చి ప్రయోగించుటవసర మనెను.

అపుడు రాముడు హనుమంతునివంక జూచెను. వెంటనే హనుమంతుడు రామునకు ప్రణమిల్లి లేచివెళ్ళుచు-మార్గమధ్యమునగల రాక్షసులను సంహరించుచు - సచ్ఛాస్త్రము అగు గంధమాదన పర్వతమునుచేరెను. కాని ఆ పర్వతమందు వేదము లేవో తెలియవయ్యెను. వాక్యరూపమను

ఓషధులే గలవు. అవి యొక విధముగ లేవు. కొన్ని విధిని బోధించునవి. మరికొన్ని విశేష విషయ సంబోధితమై విధిని నిరూపించునవి. ఇంక కొన్ని సామాన్య విశేషితవర్జితములతో గూడి విధిని ప్రేరేపించునవి. వేరొక కొన్ని చైతన్యముగలవై సర్వత్ర వ్యాపించునవి. మరొకకొన్ని విశ్వమునువివరించునవి. కొన్ని విశ్వము మిథ్య, పరమాత్మయే పరమావధి యనునవి. ఇట్లనేకవిధములుగ నున్నవానిని వినిన యాంజనేయులు ఇందేదో యొకటి తీసికొనిపోవుటకంటె అన్నియుంగల పర్వతమునే తీసికొని పోవుదమని యెంచి - గంధమాదన పర్వతమును పెకలించి - శిరముపై నుంచుకొని పోవుచుండ భరతుఁడుగాంచి, తన శత్రువెవరో వచ్చుచుండెనని యెంచి - ఆంజనేయునిపై బాణము వేయ - పర్వతముతోగూడ హనుమంతుడు నేలం బడెను. భరతుడాంజనేయునిజేరి - విషయమంతయు తెలిసికొని, సత్సంగా! సచ్ఛాస్త్రముల మాత్రమున వివేకము యొక్క మూర్ఛ పోదు. సత్సంగ, సచ్ఛాస్త్రములకుదోడు వైరాగ్యమవసరము. అపుడు వివేకము నాశించిన మోహము తొలగును. వివేకము స్వచ్ఛమగునని యెను. అపుడు హనుమంతుడు భరతునకు ప్రణమిల్లి, ఆశీర్వాదమును పొంది, పర్వతమును శిరమున ధరించి, రామునివద్దకరిగెను. అపుడా సచ్ఛాస్త్రప్రయోగమున మోహము వీడిన వివేకము- పూర్వస్మృతి కలిగి రామునకు వందనంబిడగనే శ్రీరామునకానందమయ్యెను. సైన్యము సంతోష కోలాహలమున మునిగెను.

లక్ష్మణుని మూర్ఛ తప్పిపోయెనని అజ్ఞానమను రావణునకు తెలియగనే మిగుల విచారమునుపొంది, బహునిద్ర

యందున్న క్రోధమనబడు కుంభకర్ణుని మేల్కొల్పెను. (శత్రు వువలన కలిగిన దుఃఖము క్రోధమువల్లగాని నివారణకాదు.) క్రోధరూపుడైన కుంభకర్ణుడు రావణునిట్లనెను. లోభము కంటె అజ్ఞానము బలమైనదికాదు. లోభమను వాలియే జ్ఞాన మను రామునిముందు నశించినపుడు మనమెంత? కనుక రాముని శరణుపొందుము. జ్ఞాన శాంతములవల్లనే యీ భూ మండలమందలి చరాచరములు వృద్ధి పెరుగుచున్నవి. నీవు వారి శరణొందుట మంచి" దన-రావణుడుగ్రుడై- "నీవు పిరుడ వనుకొంటిని. నీ వీరత్వము భుజించుటయందు, శూరత్వము నిద్రించుటలోను గలదు. మరెందును లేదా!" యన కుంభ కర్ణుడను క్రోధుడు, యుద్ధరంగమున బ్రవేశించెను. అపుడు జ్ఞానమను రాముడు యుద్ధాలాపములాడ కుంభకర్ణుడు "ఓ రామా! నిన్ను నేనిదివరకే జయించితిని. లేకున్న నీకు క్రోధ మేల కలుగును? క్రోధముండకున్న - ఒక స్త్రీకై యుద్ధరంగ మునకువత్తువా? అనేకులను వధింతువా? ఈనాశనమునకు కర్త వగుదువా? జ్ఞానమనబడు నీవు అజ్ఞానమున మునుగుదువా?" అనెను. అంతటరాముడు "కుంభకర్ణా! నా కార్యములను గమ నించు గ్రాహ్యాశక్తి నీకులేదు-గనుకనే యిట్లనుచుంటివి. నేనొ నర్చునది సత్కార్యము. కామ, క్రోధ, లోభ, మోహ, రాగాదులను సంహరించితిని. నాపని మంచిదికాదా?" యను వాగ్బాణము క్రోధమున బ్రవేశింప కుంభకర్ణుడను క్రోధమం తరించెను. జ్ఞానముయొక్క భాగములే వివేక శాంతములు, అవి వేరెట్లుండును?

కుంభకర్ణుని మరణవార్త రావణుడు వినెను. అంతట వ్యాకులచిత్తుడైయుండ, వానిపుత్రుడు రాగమను మేఘనాదుడు వచ్చి - రావణునితో -"ఇరువురు మానవబాలురకై విచారించెదవా? తండ్రీ! విచారముడుగుము. నేనాయిరువురను మడయజేసెదను."అని రణభూమికరగెను. అప్పుడు వివేకమైన లక్ష్మణుఁడు, రాగమైన మేఘనాదునొకబాణమున నవలీలగ రూపుమాపెను.

రాగమంతరించినవార్త రావణుఁడువిని అతి దుఃఖితుడై తెప్పరిల్లి మైరావణుని పిలిపించెను. ద్వేషరూపుడను మైరావణుఁడు రావణుని దరిఁజేరి జరిగినదంతయువిని, రామలక్ష్మణుల నంతమొనర్చెదనని చెప్పి, రణభూమికేఁగి, తన కుటిల లక్షణముల మాయచే రామలక్ష్మణులను పాతాళమునకుఁ గొంపోయెను. సత్సంగ రూపుఁడది తెలిసికొని, వెంటనే పాతాళమునకేఁగి, ద్వేషరూపుఁడగు మైరావణునిజంపి, వానికొడుకగు నిర్లోభరూపుఁడను అహిరావణుని, పాతాళమునకు రాజుగజేసి, రామలక్ష్మణులను యథాస్థానమునకు తెచ్చెను.

నావారని చెప్పబడువారెవరును లేని యజ్ఞానరూపుడగు రావణుడు దుఃఖావేశమున మునిగి, యుద్ధభూమికరగి - ఓ బాలకా! రామా, నన్ను నీవెఱుఁగవు. నీవు నాముందెంత? ఐనను తెలిపెదను. నేనులేకున్న నీవులేనట్లే, నేనున్నంతవరకే నీగొప్పతనము. ఈ విశ్వము మిథ్య యనునది నావల్లనే, విశ్వమున గౌరవస్థానము నీకు నావల్ల గలుగుచున్నది గనుక, నా యెదుటనుండి తొలగితివా - నీవు బ్రతుకుదువు; లేకున్న

నీనామ మంతరించును యని యనునంతలో, రాముడు- "ఓ అజ్ఞానీ- నీవు చెప్పెడి మాటలు నీకే తెలియనంతటి అబోధకు డవుగనుక, నిన్ను మూర్ఖుడనవచ్చును. మిథ్యయని చెప్పుచు దానిలోనే గౌరవమున్నదను మూర్ఖుడవుగనుక, ఆద్యంతము లు లేని దానిని పట్టుక పెనగులాడుచుంటివి. అనిత్యమగు సంసారేచ్ఛను వీడుము. ఆ విరక్తితో నిష్కామ కర్మయైన ర్పుము. నిష్కామకర్మయొక్క ఫలమే జ్ఞానము. జ్ఞానము నిత్యము. అదియే రామరాజ్యము. అదియే నేను. నీవో-అజ్ఞా నివి. అంధకార స్వరూపుడవు. జ్ఞానమను దివ్యజ్యోతి యెదుట అంధకారమెట్లుండును? ఆదియందున, అంతమందున లేక మధ్య మధ్యలోనుండు నీవు తగుదునని యెట్టుల చెప్పెదవు? పేరున- చేష్టలలో నజ్ఞానమువై అపుడపు డచటనచట కనుపింతువు. పదార్థములందా నీవు మిథ్యవేగదా? ఆదిమధ్యాంతములందు అన్నింటనుండునన్నెటు లెదుర్కొన నెంతువు? అదియే మూర్ఖత. నిన్ను నీవు తెలియని మిథ్యని వాదన వృథ" వాగ్వ్యయము నిష్ప్రయోజనమని - నిర్వాణరూపమగు వాక్యబాణమును ప్రయోగింపగనే- రావణుడు మరణించెను. వెంటనే రాముడు సీతను చేర్చుకొనెను.

ఈ విధానము జ్ఞాన వివేకములుగల శాంతయుతులకే విదితము. శ్రీరామచంద్రుడీవిధముగ ఆనందలీలావిలాస మొనర్చి విహితకర్మయైన విభీషణునకు లంకారాజ్యమొసగి సీతాదేవితోడ- పంచకోశ స్వరూపమగు నయోధ్యాపురము నకు బయలుదేరెను.

# రామాయణ మంటే?

## ఉత్తర కాండము

శ్రు॥ యదాప ఉచ్ఛుష్యన్తి వాయుమేవాపియన్తి
వాయుర్హ్యేవై తాన్ సర్వాన్సంవృఙ్క్తే ఇత్యధిదైవతమ్॥

ఛాందోగ్యోపనిషత్తు-చతుర్థపాఠము.

శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణహనుమదంగదాదులతోడ బయలుదేరి అయోధ్యాపురమును సమీపించగనే-వైరాగ్యమను భరతుడు పరమానందమున నెదురేగి, కరములు జోడించి, రాముని స్తుతించి, రాజ్యపాలనమొనర్ప ప్రార్థించి పట్టాభిషేకమొనరించెను. దీర్ఘకాలము రాముడచట రాజ్యమేలెను. అనగా శాంతము, వివేకము, సత్సంగత్వము మొదలగునవి కలిగి- అజ్ఞానము, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాదులు లేనిచోట- జ్ఞానము దీర్ఘకాలముండుట యనునది సహజమేగద!

# రామాయణమంటే?

## సత్యకాండము

[ భారత దేశము నాగరిక ప్రపంచముముందు తలయెత్తలేక సిగ్గుతో కృంగిపోవుచున్న సమయములో అధఃపతనమై పోవుచున్న హిందూమతాన్ని తన మహత్తరమైన ఆత్మశక్తిద్వారా పునరుద్ధరించిన స్వామి వివేకానందుని దివ్యసూక్తులు జ్ఞప్తికి దెచ్చుకొని యీ కాండమును ప్రారంభించుట యుక్తము. ]

" మన దేశమునకు గతి లేదు. స్వతంత్రమైన భావ మొక్కటియు నెవ్వరికిని దట్టదు. ఎంతసేపు ప్రాత పుంతలనే త్రొక్కుచు రామకృష్ణపరమహంస యింతవాడని అంత వాడని తలయు దోకయు లేని గాథలను కల్పించుచు వానిని గూర్చి తమలో దాము తగవులాడుచు గాలయాపన జేయు చుందురు. రామ! రామ!! జన సామాన్యమునకును మీకును ఏమైనను దారతమ్యము గలదని లోకమునకు జూపుటకుగాను మీరేమైనను జేయరా?– ఎంతసేపు మీపిచ్చియేనా మీకా నందము! నేడు (పూజామందిరమున) మీకొక ఘంట – రేపు దానిపైన నొక జేగంట, మరొకనాడు చామరము – లేదా నేడొకశయ్య, మరునాడు దాని కోళ్ళకు వెండి మలామా– ఇక భక్తులకు బరమాన్నమును బిండివంటలును, ఇక దలయు దోకయులేని వేయిగాథలు.–వేయేల, భాహ్యాకర్మ కలాపము.– ఇదియే కాదా మీ కార్యక్రమము! మీ ధోరణి! దీనికి ఆంగ్ల మున బుద్ధిమాంద్యమని పేరు. ఈవిధమైన కురత్రనపుచేష్టల

కంటె మరేమియు దలకెక్కనివారే బుద్ధిహీనులు అనబడు దురు. గంట కుడివైపున వాయించవలెనా!- చందనపు బొట్టు నుదుటనే పెట్టవలెనా, మరెచ్చటనైననుగూడ పెట్టవలెనా- హారతి మూడుసార్లీయవలెనా, నాల్గుసార్లీయవలెనా? ఈవిధ మైన సమస్యలతో నహర్నిశ లెవరించు మించుగా గలవరబడు చుందురో వారే నిర్భాగ్యులు అనదగినవారు.

(శ్రీ రామకృష్ణ మఠమువారు ప్రచురించిన - వివేకానంద లేఖా వళి- రెండవ భాగము మలికూర్పు 1951 వ సంవత్సరపు ముద్రిణ- 35 వ లేఖ- 63వ పుటలో.)

"ఓ మహా భాగ్యశాలులారా! సిరిసంపద్విహీనులై యదృష్టహీనులై, వివేక భ్రష్టులై, యధఃకృతులై, క్షుత్పీడి తులై, యసూయా ద్వేష పూరితులైయున్న యీ దేశీయుల నెవ్వరైనను హృదయపూర్వకముగా ప్రేమింప గలిగినచో- భారతదేశము పునర్జీవితమగునని నేనును నమ్ముచున్నాను. అజ్ఞాన దారిద్ర్యముల నానాటికి క్రుంగిపోవుచున్న తమ సోదర కోటి శ్రేయమును గాంక్షించి వందలకొలది స్త్రీ పురుషులు, ఉదారులు, ఎపుడు భోగవాంఛలను బూర్తిగా విడనాడి యావచ్ఛక్తితోడను కృషిచేయుదురో అప్పుడే భారతదేశము మేల్కొనును. సత్సంకల్పము నిష్కాపట్యము అఖండ ప్రేమా నురాగములు ననునవి లోకమును జయింపజాలునని క్షుద్ర మగు నా జీవితముననే నాకనుభూతమైనది. ఈ సుగుణములు గల యొకవ్యక్తి లక్షలకొలది వంచకుల - పశుతుల్యుల - కప టోపాయములను నశింపజేయ జాలును."

(అదే గ్రంథము 86 వ లేఖ 118 వ పుటలో 6-4-1897 సం॥ గల దానియందు.)

[ఈకాండము జదువుటకుముందు విశ్వశాంతికై ప్రాణము లర్పించి సత్యసామ్రాజ్య స్థాపనకు పునాదివేసిన "బాపూజీ" ఆ యా సందర్భాలలో లోకానికొసగిన యీదిగువ సందేశాలనుగూడ పాఠకులు మననం జేసికొనవలసియున్నది.]

"భగవన్నామములు వ్యక్తిత్వమును సూచించని భగవద్విశేషణములు మాత్రమే. భగవంతుడు సర్వవ్యాపి, వర్ణనాతీతుడు. అయినను మానవమాత్రుని ప్రయత్నపూర్వక స్తోత్రపాఠమే భగవన్నామము."

[గాంధీమహాత్ముని-హరిజన్ ది 12-8-1938]

"మానవులందరిలోను పరమాత్మ ప్రకాశించుచుండెను. కనుక మానవులందరు అవతార పురుషులని చెప్పవచ్చును. శ్రీరామకృష్ణులు అవతార పురుషులని పిలువబడుటకు కారణము- దేవసంపత్తి వారిలో మూర్తీభవించెనని మనము వర్ణించుటవలన. వాస్తవమునకు మానవుని భావశిల్పమే భగవదవతారము. అవతారపురుషులనుగూర్చి నిర్మించుకొనిన భావగంభీర సౌధమును చారిత్రిక ప్రమాణములు అంతగ చలింపజేయలేవు. శ్రీ రామకృష్ణాదుల చరిత్రములనుండి ఉత్పన్నమగు సంగతులు పలు రకములగు తర్కసిద్ధాంతములవల్ల గాని సమసిపోవు."

[గాంధీమహాత్ముని-హరిజన్ వ్యాసము ది 22-6-1947]

"సత్యమే భగవంతు డన్నను, భగవంతుడే ఆత్మ యన్నను ఒకటే - ఒకేనాణెమునకు సత్యప్రేమలు రెండును ముఖములవంటివి." [హరిజన్ ది 29-1-1938]

"సమాధియందలి శాంతిని అనుభవించుచున్న సమయమున రామనామస్మరణ పానకమందలి పుడకవలె తోచు ఘడియకై నేను ఆతురపడుచున్నాను. రామనామ స్మరణను అతిశయించు నిర్వికల్ప సమాధి అబ్బినపుడు కేవల స్మరణలతో పని యేమి?"

[గాంధీమహాత్ముని-యంగ్ ఇండియా ది 14-8-1924]

మానవ శరీరాంగ వైకల్యమువలెనే మానసికాంగ వైకల్యముకూడ కలదు. ఇందనేకరకములుండును. వీనిలో ఆధ్యాత్మిక నీరసమనునదొకటి. ఈ వ్యాధిగలవారు దైవసేవ పేర మానవజీవితమునకుగల బాధ్యతలను వదలి సోమరులుగ నుందురు. అందువల్ల మానసిక ఆలోచనలు దేవుడు-దయ్యములపై నుండును. వీటితో అనంతమైన వికారగుణములు పుట్టును. ఇట్టివారు వాస్తవిక జీవితమునగల మంచిని, సౌందర్యమును అభినందించలేరు. ఇది ప్రమాదకరపు వ్యాధి. ఆధ్యాత్మికాభిలాషగల వారీవ్యాధి తమకు సోకకుండ జూచుకొనుట, నిరంతర మారోగ్యానందములవైపు మనసునుంచుట యవసరము.

మానసికాధ్యాత్మిక అజీర్తియనున దింకొకటి కలదు. యుక్తాయుక్త విచక్షణలేకుండ- ఆధ్యాత్మిక ప్రబోధకుల మనుచు తెలిసీతెలియని చెత్తవ్రాతలుగల గ్రంథములు మితిమీరి చదువుట అట్టియజీర్తియగును. ఈవ్యాధి నైసర్గికమైన

ఆరోగ్యకరమైన గుణమును నశింపజేయును. అప్పుడు ఆధ్యాత్మికము పేరగల దొరకినదానినెల్ల ననుభవించుట, మంచితో చెడ్డనుకూడ కలిపి యనుభవించుట జరుగును. ఇందువల్ల ఆధ్యాత్మికాజీర్తి యేర్పడి, క్రమేణ అది మృత్యువుగ పరిణమించును. ఇట్టివారు నానారకముల వేదాంత గ్రంథములను, సూత్రములను ఊపిరి తిరుగకుండ నిరంతరము చదువుచు, మనన మొనర్చుచు, మంత్రములనుచు - ఇతరులకు చెప్పుచుందురు. కాని వాటిలో నేయొకసూత్రమునైనను తమ జీవితములో నాచరించి పరీక్షింపరు.

మరొక బలవత్తరమైన మానసిక వ్యాధి - ఆధ్యాత్మిక వ్యభిచారము-అర్థరహితమైన జీవితమును గడపువారికీవ్యాధి కలదనబడును. చేతినిండ పుష్కలముగ ధనముండును; కావలసినంత తీరికయుండును; కాని జీవితములో నిర్వర్తింపవలసిన కార్యక్రమమేదియు నిర్ణయించుకొనరు. వారికి నిర్ణీతమైన ఆదర్శమనునదుండదు. ఇట్టివారేక్షణమున నేది తోచిన యాపనిని చేయుచుందురు. ఇట్టి గుణమునే ఆధ్యాత్మిక వ్యభిచారమనవలెను.

వేరొక పిచ్చిమానసోన్మాదము. ఈరోగి జీవితములో నొకేయొక విషయమును పట్టుకొని భజనజేయుచుండును. ఒకడు జీవిత సుఖమునకు ధనమేకైక సాధనమను పిచ్చిలోపడును. మరొకడికి కీర్తిపిచ్చి; ఇంకొకనికి అధికారపుపిచ్చి; ఒకనికి దేహారోగ్యపుపిచ్చి- ఇట్టివా రా యా వెర్రిభావాలలోబడి జీవితమందు లభింపగల సుఖ సంతోషాదులన్నిటినీ సర్వనాశనము జేసికొందురు. ప్రకృతి సంబంధములైన-సహజములైన-

సర్వసూత్రములను పాటించుచు సర్వతోముఖమైన సమష్ఠాయి జీవితము జరుపుకొనిననే తప్ప మానవునకు సుఖ శాంతులను నవి దక్కవను విషయము తోచదు. ఈ మనోన్మాద రుజాగ్రస్తుల దృక్పథమెప్పుడును వ్యాకులముతో, వ్యగ్రముగ- సంకుచితముగ నుండును. తుదకు తామాశించిన ఆదర్శము నెప్పటికిని చేరుకొనకనే తనువును విడతురు. ఎందువల్లననగా- మానవజీవితము వైవిధ్యవికాసము గలది. సర్వతోముఖముగ వ్యాపించి వర్తించిననేదప్ప నిజమైన జీవితసౌఖ్యము లభింపదు.

ఆధ్యాత్మిక వాదులమని జెప్పుకొను వారిలో మతోన్మాదమను వ్యాధియొకటి కలదు. వీరు గుడ్డిగా యేదోయొక యభిప్రాయమునో సూత్రమునో పట్టుకొని వ్రేలాడుదురు. కాని అందలి సత్యమును పరీక్షకు పెట్టి పరిశీలించి చూడరు. ఇటువంటి మూఢులకు యుక్తాయుక్త పరిజ్ఞానము పట్ల, నిరూపితమైన సత్యముపట్ల అమిత కోపము, ఏహ్యాభావము నుండును. ఈమతోన్మాదులు మానసిక సౌష్టవము కొరకు, ఆరోగ్యాభివృద్ధికొరకు కృషి యొనర్పక తమను తామే నాశన మొనర్చుకొనుచుందురు.

శరీర వ్యాధులవలె మానసిక వ్యాధులు, ప్రత్యక్షముగ కనుపించక పోవుటచే సకాలమున, సరిగ గుర్తించి చికిత్స జేసుకొనుట కవకాశము లేదు. అవి లోలోన ప్రబలి క్రమేపీ కుంగదీసి జీవితమును నాశనము జేయును.

ఇట్టివారలకు మొదటిగొయ్యి అయోగ్య వివాహము; ద్వితీయము లైంగిక వ్యాకులత; తృతీయము ధనదాహము; మనస్సును భయము, నిరాశ, చింత, అత్యాశ, కోపము,

సోమరితనము, నిర్వ్యాపారత్వము మొదలగు క్రిమిజాతుల బారినుండి రక్షించుకొనకపోవుట చతుర్థము- ఇట్టివనేకములు గలవు. స్వబుద్ధి నుపయోగించి యిట్టివానిని స్వాధీనమొనర్చుకొని - శరీరముపై బుద్ధికిగల ఆధిపత్యమును అనుభవము ద్వారా గ్రహించుట యవసరము- అపుడు ఆనందము కలుగును. తద్వారా ఆరోగ్యము, సద్విచారము, నిశ్చలత యేర్పడును. ఆత్మోన్నతికిదియే మార్గము. ఇట్టివారు అంతర్వాణి ననుసరించి యాచరించిన సంకల్పసిద్ధి నొందుదురు.

జీవునకు భావనాశక్తి సృష్టిలో యేర్పడుచున్నది. దానిని భావముగ నుపయోగించుకొనుటలో - మంచి చెడ్డల వినియోగమునుబట్టి సత్ఫల దుష్ఫలితములు గలుగును-బాహ్య ప్రకృతిని స్వాధీనమొనర్చుకొనుటలో మానవు డుత్తీర్ణుడయ్యె ననవచ్చును. ఇంకను బాహ్యప్రకృతి స్వాధీనతకై అమితకృషి చేయబడుచున్నది. కాని మానవజన్మకు బాహ్యప్రకృతిని వశ మొనర్చుకొనుటలోనేగాక స్వస్వరూపజ్ఞానము నభివృద్ధిపరచుకొనుటలోనే సార్థకత, ప్రజ్ఞగలదు. నిజమునకు మానవునకు బాహ్యవిషయములను గురించికంటె తన్నుగురించి తెలిసినదే బహుతక్కువ. తానెవరో, తన యథార్థస్థితి యెట్టిదో తెలియకపోయిన పిమ్మట బాహ్య విషయ పరిజ్ఞానమువల్ల గలుగ ప్రయోజనము సత్ఫలితము నీయజాలదు.

ఇదియే రామరాజ్యమనబడును. రామాయణమిదియే. అద్దేపల్లి వంశః పారావార సుకాంచనసగోత్ర రామయాఖ్య సుబ్బమాంబలపుత్ర కవికేసరి బిరుదాంకిత సత్యనారాయణ విరచిత సత్యరామాయణము-సర్వము-సమాప్తము.